స్వగ్రామాలకు చేరిన భారీ ప్రభలు

నాదెండ్ల: మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండకు తరలివెళ్లిన గ్రామ ప్రభలు సురక్షితంగా తిరిగి స్వగ్రామాలకు చేరాయి. మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం, అప్పాపురం గ్రామ భారీ విద్యుత్ ప్రభలు ఈ నెల 17న ఉదయం ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక పూజల అనంతరం కోటప్పకొండ వెళ్లాయి. 18వ తేదీ ఉదయానికి కోటప్పకొండకు చేరుకుని రాత్రి ఉత్సవాల అనంతరం తిరిగి 19వ తేదీ ఉదయం స్వగ్రామాలకు తిరుగు పయనమయ్యాయి. 90 అడుగుల ఎత్తు గల భారీ ప్రభలు 14 కిలోమీటర్ల తిరుగు పయనం అనంతరం స్వగ్రామాలకు చేరాయి. ఒక్కో ప్రభ నిర్మాణానికి రూ.30 లక్షల మేర ఖర్చు చేసి మహాయజ్ఞంలా జరపటం విశేషం. మరో దఫా ప్రభలకు గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

దివ్యాంగుల భవన నిర్మాణానికి చర్యలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



కోటప్పకొండలో దివ్యాంగ కళాకారులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: దివ్యాంగుల భవన నిర్మాణంతో పాటు జిల్లాలో 46 మందికి మోటారు వాహనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద నవ భారత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్నాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శనివారం రాత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడి దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అభినవ ఘంటసాల బిరుదాంకితుడు డాక్టర్ అక్కిరాజు సుందరరామమూర్తి హాజరయ్యారు.

తిరుగుముఖం పట్టిన ప్రభలు

యాత్రికులకు ఉచితంగా అల్పాహారం



నరసరావుపేట ఈస్ట్: మహాశివరాత్రి రోజు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో జాగరణ చేసిన ప్రభలు ఆదివారం తిరుగుముఖం పట్టాయి. కనక తప్పెట్లు, తిన్‌మార్ డప్పులు, డీజే సౌండ్స్‌తో యువకుల సందడితో ఆదివారం సాయంత్రానికి పట్టణంలోని వాటివాటి స్థానాలలోకి చేరాయి. తిరునాళ్ల నుంచి తిరిగివచ్చిన యాత్రికులకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పలు సంస్థల నిర్వాహకులు ఉచితంగా పులిహోర, కిచిడి, వెజటబుల్ పలావు అల్పాహారంగా అందించారు. శివునిబొమ్మ సమీపంలో విశ్వజననీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార కేంద్రాన్ని పల్నాడుజిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్‌బాబు ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం పట్టణంలో తిరునాళ్ల వాతావరణం నెలకొంది. పట్టణ ప్రధాన వీధులు బొమ్మలు, ఇతర తిరునాళ్ల సామగ్రి విక్రయించే తాత్కాలిక దుకాణాలతో నిండిపోయాయి. తల్లిదండ్రులు తమ చిన్నారులతో బొమ్మలు, ఇతర సామాగ్రి కొనుగోళ్లకు ఆసక్తి చూపటంతో ప్రధానవీధి రద్దీగా మారింది. పోలీసులు ట్రాఫిక్ మళ్లించి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

24న వైద్య శిబిరం

శావల్యాపురం: జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం(24వ తేదీ) పురస్కరించుకుని వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వైద్య నిపుణుడు డాక్టరు వాసు సారథ్యంలో ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మన్నేపల్లయ్య స్వామి ఆలయ ఆదాయం రూ.7.21 లక్షలు

బొల్లాపల్లి: మండలంలోని మన్నేపల్లి తండా సమీప అటవీ ప్రాంతంలోని మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల ముగిసింది. తిరునాళ్లను పురస్కరించుకొని దేవాలయ ఆదాయం ఈ ఏడాది రూ.7.21లక్షలు సమకూరిందని దేవదాయ శాఖ అధికారి జి.శ్రీనివాసులు తెలిపారు.




























22న మంత్రులు వేల్పూరు రాక

శావల్యాపురం: మండలంలోని వేల్పూరులో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు 22వ తేదీ రానున్నట్లు ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఒకే ప్రాంగణంలో 25 సెంట్లు స్థలంలో నిర్మాణ పనులు పారదర్శకంగా జరిగినట్లు చెప్పారు. అలాగే రూ.2 కోట్ల 85 లక్షలతో మూడు కిలోమీటర్ల మేర గ్రామంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.


ప్రారంభోత్సానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ భవనాలు

ముప్పైమూడేళ్లకు.. మునుపటిలా..


ఒక్కటైన పూర్వ విద్యార్థులు

అమరావతి: ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. 33 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు నేడు ఒక్కటయ్యారు. దేశ విదేశాల నుంచి పాఠాలు నేర్పిన పాఠశాలకు చేరుకున్నారు. అమరావతి శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్ 1989–90 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీ సమ్మేళన కార్యక్రమం ఆదివారం స్కూల్లో జరిగింది. చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు పలుకరించుకొని, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి తరగతి గదిలో పాఠాలు విన్న 250 మంది విద్యార్థుల్లో దాదాపు 150 మంది కలుసుకొని కుశల ప్రశ్నలు వేసుకొన్నారు. ఈ సమ్మేళనం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు యాయవరం గోపి, వాకా వెంకట సత్యనారాయణ, గుడిశె నాగేశ్వరరావు, శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. తమ వివరాల పత్రాలను పూర్తి చేసి ఒకరి నొకరు, పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరినీ సన్మానించారు. 2013లో పాఠశాలలో తమవంతుగా రూ. 4.5లక్షలతో తరగతి గది నిర్మించిన ఈ పూర్వ విద్యార్థులు.. భవిష్యత్‌లో అదే విధంగా ముందుకు పోవాలని నిర్ణయించారు.

26న ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయ 31వార్షిక తిరునాళ్ల మహోత్సవం ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా 24వ తేదీ తెల్లవారుజామునుంచి ఆలయంలో హరేరామ నామ సంకీర్తన ఏకాహం, 25న స్వామి వారికి ప్రత్యేక పూజలు, అన్నదానం, 26న హనుమద్దీక్ష విరమణ, సామూహిక ఆకుపూజలు, పొంగళ్ళు సమర్పణ, సాయంత్రం తిరునాళ్ళ మహోత్సవం జరుగుతుందన్నారు. సాయంత్రం హనుమత్‌జ్యోతిదర్శనం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

మట్టి శివలింగానికి మహా రుద్రాభిషేకం

రాజుపాలెం: మండలంలోని బ్రాహ్మణపల్లిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శివాలయంలో మహారుద్రాభిషేకం నిర్వహించారు. అప్పటికప్పుడు మట్టితో తయారుచేసిన శివలింగానికి గుంటూరు అమ్మా ఆశ్రమం బాబా, వారి మిత్ర బృందంతో రుద్రాభిషేకం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకాన్ని తిలకించారు. ఆ సమయంలో శివనామస్మరణంతో ఆప్రాంతం మార్మోగింది. అనంతరం భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.


మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అమ్మా ఆశ్రమ నిర్వాహకులు









విన్సెంట్‌పాల్‌కు సన్మానం



చిలకలూరిపేట టౌన్: పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు చుక్కా విన్సెంట్ పాల్‌కు గౌరవ డాక్టరేట్ లభించటం అభినందనీయమని పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కొనియాడారు. హరియాణా రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్, పాల్‌కు ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు లంకా ఆదినారాయణరెడ్డి, కందిమళ్ల మురళీధరరావు, బిట్రా నాగేశ్వరరావు, ఎ.కోటి సుబ్బారావు, ధారా కొండయ్య మాస్టారు పాల్గొన్నారు.

డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ అరుదైన రికార్డు

ఒకేసారి పదిమందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు

నరసరావుపేట: జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ డాక్టర్లు రికార్డు సృష్టించారు. ఒకేసారి పది మందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేశారు. ఆదివారం హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి ప్రముఖ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ వేపూరి రాజేష్ వివరాలను వెల్లడించారు. తమ హాస్పిటల్‌లో ఒక కేసుతో మొదలై ఒకేరోజు 10 కేసులు చేసే స్థాయికి హాస్పిటల్ చేరిందన్నారు. పది కేసుల్లో ఒక కేసు కూడా సమస్య లేకుండా ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున వచ్చి సర్జరీ చేయించుకున్నారన్నారు. పేషంట్స్‌కు 30 రోజుల తర్వాత వినికిడి, మాట్లాడించడం జరుగుతుందని వివరించారు. ఈ ఆపరేషన్లను పర్యవేక్షించేందుకు గుజరాత్ నుంచి డాక్టర్ రాజేష్ మెంటార్ డాక్టర్ నీరజ్ సూరి మేడం వైద్య బృందం వచ్చినట్లు చెప్పారు. అన్నీ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఉచితంగా చేశామని అంతేకాకుండా ఈఎన్‌టీ విభాగంలో అన్ని రకాల సర్జరీలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేస్తామని, ఈ అవకాశాన్ని పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆపరేషన్లు చేయించుకున్న వారితో డాక్టర్లు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

నరసరావుపేట ఈస్ట్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పాతూరులోని భీమలింగేశ్వరస్వామి ఆలయం, రావిపాడురోడ్డు బాలయ్యనగర్‌లోని కల్యాణ సుందరేశ్వరస్వామి ఆలయం, బరంపేటలోని వాయుమల్లేశ్వరస్వామి ఆలయం, ఎన్ఎస్‌పీ కాలనీ శివాలయం తదితర ఆలయాలలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అనంతరం లింగోద్భవకాలంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు.

గణపవరంలోని..

నాదెండ్ల: గణపవరంలోని గంగాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం రాత్రి కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కెల్లంపల్లి వీరయ్య జ్ఞాపకార్థం ప్రసాద వితరణను వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

వితంరాజుపల్లిలో..

వినుకొండ(నూజెండ్ల): మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండలంలోని వితంరాజుపల్లి సమీపంలోని సాయి బృందావనం(చిన్న షిరిడి)లో హిమాలయ గురూజీ దివ్య ఆశీస్సులతో వినుకొండ శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో తలపెట్టిన మహా అఘోర భస్మపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పది వేల మంది భక్తులతో రాత్రి జాగారం చేశారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆదివారం ఉదయం వరకు కొనసాగాయి.



ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



గణపవరంలో స్వామివార్లకు కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

స్థానిక శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



వల్లభేశ్వరస్వామి కల్యాణం దృశ్యం

వైభవంగా కల్యాణోత్సవం

రొంపిచర్ల: మండలంలోని శివాలయాల్లో శనివారం రాత్రి మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. రొంపిచర్లలోని శంకరేశ్వరస్వామి, విప్పర్లలోని గంగా పార్వతీ సమేత వల్లభేశ్వర స్వామి, వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వరస్వామి, కొత్తపల్లి, సంతగుడిపాడు, పరగటిచర్ల, గోగులపాడు, మాచవరం, బుచ్చిపాపన్నపాలెం, కొనకంచివారిపాలెం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. లింగోద్భవ సమయంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఉపవాసాలు ఉండి జాగరణ చేశారు. భజనా కార్యక్రమం నిర్వహించారు.



శివపార్వతుల కల్యాణ దృశ్యం

పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్

క్రోసూరు: క్రోసూరు ఎస్సీ కాలనీకి చెందిన బీటెక్ విద్యార్థినికి మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు ల్యాప్‌టాప్ అందజేశారు. హైదరాబాద్‌లో జాబ్ కోసం శిక్షణ పొందుతున్న విద్యార్థిని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సహాయం అందించినట్లు వారు ఆదివారం తెలిపారు. ఫౌండేషన్ ద్వారా 340 మందికి సేవా కార్యక్రమాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ స్టేట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మాగులూరి హరిబాబు, సభ్యులు కృష్ణారావు, కిరణ్, ప్రసాద్, సుబ్బారావు, వాసు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నేడు గృహ సారథులకు శిక్షణ

పెదకూరపాడు: మండలంలోని 14 గ్రామ సచి వాలయాల గృహ సారథులు, కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం సోమవారం పెదకూరపాడులోని ఎన్ఎస్పీ కాల్వ వద్ద షాదీఖానాలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల సచివాలయ కన్వీనర్ మాగులూరి అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు చిన్నమక్కెన, లింగంగుంట్ల, ముస్సాపురం, పడపాడు, పాటిబండ్ల గ్రామాలకు ఉదయం 11 గంటలకు హుస్సేన్ నగరం, రామపురం, బుచ్చయ్యపాలెం, గారపాడు, లగడపాడు, కనిగండ్ల గ్రామాలకు మధ్యాహ్నం 12గంటలకు 75త్యాళ్ళూరు, జలలపురం, అబ్బురాజు పాలెం గ్రామాలకు, మధ్యాహ్నం 1గంటకు బలుసుపాడు, కమ్మంపాడు, పరస, కాశీపాడు, తమ్మవరం గ్రామాల వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరు కానున్నట్లు తెలిపారు.


దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

అమరావతి: మండల పరిధిలోని అత్తలూరు గ్రామంలో పూదోట కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ పూదోట పాపారావు జన్మదిన సందర్భంగా వృద్ధులకు, దివ్యాంగులకు సాయమందించారు. ఆదివారం అత్తలూరులో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థినులకు సైకిళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వృద్ధులకు రూ.1,500ల విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎం ఫాదర్‌లు పూదోట బాలరాజు, నవీన్, పూదోట అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి శాంతికల్యాణం

నకరికల్లు: మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణవేడుకలు ఆదివారం కనులపండువగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం అయిన శ్రవణం పురస్కరించుకొని వేడుకలు జరిపించారు. అర్చకులు వినుకొండ కృష్ణకాంతాచార్యులు, నరసింహమూర్తి ఆచార్యులు, సూర్యప్రకాశ్‌శర్మ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విశేష అభిషేకాలతో పాటు పంచామృతస్నపన, గంధ మార్చనలు, హరిద్రార్చనలు చేశారు. అమ్మవారిని, స్వామివారిని విశేషంగా అలంకరించారు. పలుగ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివార్ల శాంతికల్యాణంలో పాల్గొన్నారు.





















సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

- వాడుకకు పనికిరాని వాహనములు (7) 28-2-2023న ఉదయం 11 గం॥లకు వేలము వేయబడును. ఆసక్తి గలవారు పాల్గొనవలసినదిగా కోరడమైనది. సంప్ర: 9866021749, గుంటూరు.

EDUCATION

- గుంటూరు ఫిజియోథెరపి కాలేజ్ నందు ఇంటర్, Bi.PC పాసైన వారికి బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపి (BPT) మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపి (MPT) సీట్లు కలవు. ✆ 6300004967, 8712100333

REAL ESTATE

- గుంటూరు,గోరంట్ల,మధురానగర్-1,అంజలి, కల్పతరువు, టీచర్స్ కాలనీ, శ్రీనగర్, భవానీనగర్, లాం, చలపతి, రాజీవ్‌టౌన్ షిప్, GPR, అగతవరప్పాడు, (జనచైతన్య ప్లాట్స్ మాత్రమే) 98494 73838
- గుంటూరు గోరంట్ల రవితేజ వెంచర్‌లో ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌కు కొనబడును. క్లియర్ టైటిల్ ప్లాట్స్ మాత్రమే. సంప్ర॥ ✆ 9502168948

PLOT FOR SALE

- గుంటూరు ఆటోనగర్ ఫేస్-2 నందు ఇండస్ట్రియల్ సైట్ ఉత్తరం ఫేసింగ్ 2000 చ॥గ॥ స్థలంలోని షెడ్‌తో సహా అమ్మబడును.నో బ్రోకర్స్ ✆ 9866463999

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
- సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 94922 02999

WANTED

- ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కావలెను. సంప్ర: 97040 70438
- ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు ఒంగోలు, సత్తెనపల్లి, మంగళగిరిలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: 9866618811, 9866618877
- గుంటూరులో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్స్ కావలెను. విద్యార్హత: 8వ తరగతి చదువుకొని ఉండవలెను. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 91000 24059
- డ్రైవర్లు (నైట్) కావలెను. అనుభవం ఉండవలెను. జీతం. 11000/- వరకు ఇవ్వబడును. పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, గుంటూరు. సంప్రదించండి. 92487 24446
- Healtheek కంపెనీ వారు ఫార్మా, న్యూట్రీ అగ్రి, హోమ్‌కేర్ ప్రొడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 9963585301
- Gnt కొరిటెపాడు+బ్రాడీపేటలో వర్క్ చేయుటకు లేడీటెలికాలర్స్ + డిస్ట్రిబ్యూటర్ + ప్యాకింగ్‌కు 70No's కావలెను. సోటార్లైట్స్. T:9AM-6PM, జీ: 8000-15000 ✆ 9985137349, 9154170988
- MNC, IT కంపెనీల్లో రిసెప్షనిస్ట్ డేటా ఎంట్రీ అకౌంటెంట్స్, టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, అడ్రస్ వెరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్‌బాయ్స్, జీతం:10-20వేలు. 7993976590
- ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు DTP ఆపరేటర్స్, టెలికాలర్స్, మార్కెటింగ్ ఆఫీసర్స్, డైనమిక్ మరియు స్మార్ట్ లేడీస్ కావలెను ✆ 8639578021
- గుంటూరు బస్టాండ్ ఎదురు ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th-Degree. Salary :8000-10000 Time:9:00AM-6:00PM ✆ 9989398775
- గుంటూరులోని ప్రముఖ టూవీలర్ ఫైనాన్షియల్ కంపెనీ నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul : డిగ్రీ. Age: 25సం॥లోపు. సంప్ర॥ ✆ 8978855399
- సత్తెనపల్లి నందు ప్రముఖ ట్రైన్స్ కంపెనీలో మరియు ఇంట్లో పనిచేయుటకు నమ్మకమైన భార్యభర్తలు, కారుడ్రైవర్, వ్యాపార అనుభవం కలిగిన గుమాస్తాలు స్త్రీ/పురుషులు కావలెను. 9440248483
- దేశంలోనే నెంబర్ వన్ నెట్వర్క్ GTPL ద్వారా ఇంటర్నెట్ మరియు కేబుల్ టీవీలను బాపట్ల నియోజకవర్గంలో అందిస్తున్న BCT నెట్వర్క్స్ నందు పనిచేయుటకు వెంటనే టెక్నీషియన్లు మరియు అసిస్టెంట్ టెక్నీషియన్లు కావలెను.9479475757
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రముఖ విద్యాసంస్థకు గుంటూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కౌన్సిలర్స్, టెలికాలర్స్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 8918578052, 8885759046
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9069509588
- బుల్స్ బ్యాడ్‌మింటన్ ఏరినా నందు పని చేయుటకు ఇంటర్ చదివిన వర్కర్ (జెంట్స్) కావలెను. ఉదయం 5గం॥ నుండి మధ్యాహ్నం 1గ॥ వరకు. జీతం:10,000. 7075551737
- గుంటూరు పరిసర ప్రాంతాలలో Job చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ (అనుభవం) కావలెను. ✆ 83674 60999, 83674 90999
- గుంటూరు నగర సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీ : 12,000/- వయస్సు : 50 సం॥ ల లోపు, 4 వీక్లీ ఆఫ్స్ ✆ 83098 07283
- టెలీకాలర్స్ : 10th to డిగ్రీ చదివి ... వయస్సు 28 ... 9000 నుండి 12000 తరువాత 25000. సంప్ర॥ 7730020450.
- స్టార్ హోమ్ కేర్ Hyd. లో వృద్ధులకు, పేషంట్లకు సేవ చేయుటకు. బీబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ / పు. లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/- నుండి 25,000/- రూం + భో. ఫ్రీ. ఫోన్: 78010 99881, 86398 28228
- తాడేపల్లిలో గల ప్రముఖ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నందు కాంట్రాక్ట్ లేబర్ బాయ్స్ కావలెను. అర్హత: 10th పాస్/ఫెయిల్, Age: 40 సం॥లోపు. సంప్ర॥ ✆ 70135 29356
- మార్టూరు శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అడ్మిన్ ఆఫీసర్, వంటవారు (1+1) కావలెను ✆ 91004 63624
- WANTED FEMALE TELECALLERS. Contact: Koritapadu 3rd Line, Beside Apollo Pharmacy, Guntur. Cell : 96528 01408, 93909 86791.
- ప్రముఖ ఫైనాన్స్ కంపెని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒంగోలు, చీరాల, అద్దంకి, మార్కాపురం, కందుకూరు, దర్శి, గిద్దలూరు బ్రాంచీలలో పనిచేయుటకు రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్ / డిగ్రీ. వ: 28సం॥ లోపు, టూవీలర్ తప్పనిసరి. సంప్ర॥ ✆ 98856 29535
- Govt.ఆమోదించిన MNC కంపెనీలో P/F టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు 60 మంది కావలెను. గృహిణులు కూడా అర్హులే. P/T: 10K, F/T:20Kఆదాయం.వర్క్‌ఫ్రమ్‌హోం.9392343484.
- ప్రముఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లో కార్గో లోడర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను, జీతం: 22000/- ఆపైన, వ: 18-35, రూమ్+ భోజనం ఫ్రీ. ఫోన్ : 8886186894.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పెన్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


"స్వయంకృషివలునికి"
జన్మదిన శుభాకాంక్షలు
సామాన్య రైతు కుటుంబంలో జన్మించి,
స్వయంకృషితో తన జీవన యాత్ర ప్రారంభించి
నేడు రాష్ట్ర వ్యాప్తంగా గర్వించదగ్గ పారిశ్రామికవేత్తగా ఎదిగి,
పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా
ఎందరో పాడిరైతులకు, మరెందరికో ప్రత్యక్షంగా,
పరోక్షంగా జీవనోపాధి కల్పించిన రైతు జనభాంధవుడు
మన ప్రియతమ శాసనసభ్యులు
"శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు" గారికి
జన్మదిన శుభాకాంక్షలు
బొల్లా శ్రీనివాసరావు
మేనేజింగ్ డైరెక్టర్
బొల్లా గిరిబాబు
మేనేజింగ్ డైరెక్టర్
ఈదర నాగేశ్వరరావు
డైరెక్టర్
వీరవల్లి సుబ్బయ్య
డైరెక్టర్
రామినేని శ్రీనివాసరావు
డైరెక్టర్
చింతా గిరిబాబు
డైరెక్టర్
VALLHABHA
HOMES
Building Joys Forever!
వినుకొండ పట్టణంలో
ప్రప్రథమంగా
గేటెడ్ కమ్యూనిటి
నిర్మిస్తున్న
ఏకైక సంస్థ
వల్లభ హోమ్స్
VALLHABHA
MOUNT NEXT
A NEXT LEVEL LIFESTYLE
వల్లభ ఫీడ్స్ ప్రై.లిమిటెడ్
బైపాస్‌రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా.
సెల్: 97041 96777, 96408 36999
తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు
పిడుగురాళ్ళ
వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రై.లిమిటెడ్
వెంకుపాలెం గ్రామం వినుకొండ; కాణిపాకం చిత్తూరు; మల్కాపూర్ హైదరాబాద్
సెల్: 99851 03777, 93810 27234, 98857 35363, 91211 55555
Vallhabha
రుచికరమైన
పెరుగు
Delicious Curd
Vallhabha
వల్లభ
తాజా
పన్నీర్
AN ISO 22000 CERTIFIED COMPANY
Vallhabha
Quality & Tasty Paneer